'రచన'
ఆవిష్కరణోత్సవ
సందర్భంలో...
(1991)







సంపుటి : 7
సంచిక : 5
ఆగస్టు : 2007


177

పేజీలు : 100
వెల : రూ. 20/-

# రచన
ఇంటింటిపత్రిక

ముఖచిత్రం : **'రాచకొండ విశ్వనాథశాస్త్రి రచనా సాగరం' ముఖచిత్రం** చిత్రకారుడు : **బాపు**

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
***email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com www.rachana.net***




రాచకొండ విశ్వనాథశాస్త్రిగారి
రచనా సాగర జ్ఞాపకాల మందసం
ఈ నెల సంచిక!

(ఈ 'ప్రాక్టీస్' సంతకాల వయసు అరవై ఏళ్ళు)

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-44
ఫోన్: 27612041

**సంపాదకుడు**

వై.వి.యస్.ఆర్.యస్.తల్వశాయి

**అసోసియేట్ ఎడిటర్**

'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***



విశాపట్నంకి ఏరాడ కొండ, ఆధునిక వచన సాహిత్యానికి రాచకొండ కొండ గుర్తులు.

రావిశాస్త్రిగారు నిబద్ధత గల గొప్ప రచయిత అన్నది అందరికీ తెల్సిన నిఖార్సయిన నిజం! బడుగు వర్గాల బాధల వ్యధల గాథలను తన రచనలలో చెప్పడమే కాకుండా నిజజీవితంలో న్యాయవాదిగా వారికి బాసటగా నిలిచిన మనీషి అన్నది కూడా అందరికీ తెల్సును. ఆయన రచనలు అనుసరణీయాల యినా కొంత అందిపుచ్చుకున్నవారు ఇద్దరే ఇద్దరు! ఆయన ఆలోచనాధోరణిలో రచనలు చేసిన, చేస్తున్నవారు రెండు పదులకు మించరు. అందుకే ఆయన రాచకొండ!

బెంగుళూరు, హైదరాబాద్‌లలో ఉన్న కొందరు సాహిత్యాభిమానులు ఆయన సమగ్ర (కొన్ని అసంపూర్ణాలే అయినా) సాహిత్యాన్ని *'రాచకొండ విశ్వనాథ శాస్త్రి రచనా సాగరం'* పేరిట ఒకే సంపుటి(1/4 డెమి సైజులో దాదాపు 1300–1400 పేజీలు)గా ప్రచురించి జూలై 30న ఆవిష్కరింపజేస్తున్నారు. ఈ సందర్భంగా 'రచన' కూడా రావిశాస్త్రిగారి జ్ఞాపకాలను నెమరువేసుకుంటున్నది.

'రచన'లో *'ప్ర–జ'* శీర్షికను నిర్వహించారు. అనుకోకుండా లభ్యమైన వారి మొట్టమొదటి నవల *'ఆడదాని సాహసం'* (1950); జ్ఞాపకాలు; డైరీ 'రచన'లో ప్రచురించడానికి ఆయన అనుమతించారు. కారణాంతరాలవల్ల జ్ఞాపకాలు, డైరీ కొద్ది నెలలే ప్రచురించి ఆపివేయడం జరిగింది. ఆలస్యంగా *'ఆడదాని సాహసం'* పూర్తిగా ప్రచురింప గలిగాం. సారా కథలను నెలనెలా ప్రచురించాం. *'ఏడో చంద్రుడు'* సీరియల్‌గా వేయ మన్నారు. కానీ ఐదారు పేజీలే రాయ గలిగేరు. వారి అంత్యక్రియల అనంతరం ఇంటి కొచ్చేసరికి *'ప్ర–జ'* కోసం రెండు ప్రశ్నలు పోస్ట్‌లో వచ్చి ఉండడం....! ఆ విధంగా 'రచన'లో కూడా, వారి ప్రమేయం లేకుండానే, వారి రెండు అసంపూర్ణ రచనలు వెలువడ్డాయి. వీటన్నింటిని కూడా రావిశాస్త్రిగారి బృహత్ రచనా సంపుటిలో చేర్చడం నాకు వ్యక్తిగతంగా చాలా ఆనందాన్ని కలిగించిన విషయం.

'రచన' ప్రారంభ సంచిక ఆవిష్కరణ (1991) సభకు వచ్చిన సభికుల్లో ఆయనే మొట్టమొదటి వారు. వేదిక మీద వ్రేలాడగట్టిన సంచిక సరిగా నా నెత్తిమీద ఉండగా, *'నీ బ్రెయిన్ ఛైల్డ్ ఈ పత్రిక'* అని చమత్కరించడం రావిశాస్త్రిగారికే చెల్లింది.

నా వ్యక్తిగత సేకరణలో ఉన్న వారి సమాచారాన్ని మరోసారి మననం చేసుకునే ప్రయత్నంగా ఈ నెల 'రచన'ను ఈ విధంగా తయారించడం జరిగింది.

రావిశాస్త్రిగారి అసంపూర్ణ రచనల పంథాలోనే వారి రచనలను కొన్నింటిని పునఃప్రచురించడం జరిగింది. పూర్తిగా మళ్ళీ మళ్ళీ చదవాలనుకునేవాళ్ళు *'రాచకొండ విశ్వనాథశాస్త్రి రచనా సాగరం'* స్వంతం చేసుకొనక తప్పదు మరి!

21 జూలై 2007




**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**



‘రచన’ ప్రారంభ సంచిక తొలి ప్రతిని డి.వి. సుబ్బారావుగారి నుంచి స్వీకరిస్తూ...... ఆన్‌లుకర్స్ వై.రాంబాబు & శాయి

# రాజు, మహిషి! ప్రేమ, మనిషి! — రాచకొండ విశ్వనాథశాస్త్రి




(ఈ ‘ప్రాక్టీస్’ సంతకాల వయసు అరవై ఏళ్ళు)





# రాచకొండ రచనా పురస్కారం



రాచకొండ విశ్వనాథశాస్త్రిగారి రచనా మార్గాన్ని అనుసరించి కథా రచనలు చేసిన, చేస్తూ ఉన్న రచయితలకి ప్రతియేటా పురస్కారంగా 5000 రూ॥; దారి, వసతి ఖర్చులకుగాను 1000 రూ॥ - వెరసి అక్షరాల 6000 రూ॥ ఇవ్వటానికిగాను "***రాచకొండ రచనా పురస్కార సమితి***" ఏర్పడింది. దీనికి అధ్యక్షులు కాళీపట్నం రామారావుగారు, కార్యదర్శి 'రచన' శాయిగారు, కోశాధికారి కవనశర్మగారు. ప్రతీ సంవత్సరం సాహితీ అభిమానులు సూచించిన పేర్లను పరిశీలించి పై ముగ్గురు పురస్కారం ఎవరికివ్వాలన్నది నిర్ణయిస్తూ వస్తున్నారు. ఇప్పటికి 1998లో భూషణం గారికి; 1999లో (శ్రీమతి) బీనాదేవిగారికి; 2000లో పతంజలిగారికి; 2001లో కేతు విశ్వనాథరెడ్డిగారికి; 2002లో డా॥ కేశవరెడ్డిగారికి; 2003లో  వివినమూర్తిగారికి, 2004లో సొదుం జయరాంగారికి; 2005లో సింగమనేని నారాయణగారికి; 2006లో 'అర్నాద్' గారికి;  2007లో తుమ్మేటి రఘోత్తమరెడ్డిగారికి ఈ పురస్కారాలు ఇచ్చాం. 2008కి గానూ శ్రీ అట్టాడ అప్పలనాయుడుగారు ఈ పురస్కారానికి ఎంపిక చేయబడ్డారు. మామూలుగా ఈ పురస్కారం 2008 ఫిబ్రవరిలో జరిగే 'కథానిలయం' వార్షికోత్సవ సభలో ఇవ్వాల్సి ఉంది. అయితే -

కొందరు రావిశాస్త్రి అభిమానులు తలపెట్టిన ***'రాచకొండ విశ్వనాథశాస్త్రి సమగ్ర సాహిత్యం'*** ప్రచురణ పనులు చురుకుగా పూర్తవుతున్నాయి. దాని ఆవిష్కరణ సభ, హైదరాబాద్‌లో, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లోని ఎన్.టి.ఆర్. ఆడిటోరియంలో జూలై 30న జరుగనున్నది. అదే వేదిక మీద ***'రాచకొండ రచనా పురస్కారం'*** అందజేయబడుతోంది.

అభిమానులిచ్చిన విరాళాల్లో ఖర్చులు పోనూ మిగిలిన సొమ్ము **FD** లలో వేస్తున్నాం. ఇప్పటికి 51,000 రూ॥ వేసాం. శ్రీకాకుళంలో ఉన్న కెనరా బ్యాంక్‌లో **(SB A/c No 7797)** "***రాచకొండ రచనా పురస్కారం***" పేరిట **Account** ఉంది.

## తెలుగు కథాభిమానులకో విన్నపం

ఈ పురస్కార నిధి విషయంలో మీకు తోచిన సహాయం అందజేయ మని అర్థిస్తున్నాం. చెక్కులు, డ్రాఫ్టులు "***రాచకొండ రచనా పురస్కారం***" పేరిట, "*శ్రీకాకుళం*"లో చెల్లింపబడే విధంగా, పంపమని కోర్తున్నాం.

మాలో ఎవరికైనా మీరు నేరుగా మీ విరాళం అందించవచ్చు


**కాళీపట్నం రామారావు**
విశాఖ బ్యాంక్
'ఏ' కాలనీ
శ్రీకాకుళం - 532 001

**వై. వి. ఎస్. ఆర్. ఎస్. తల్పశాయి**
1-9-286/3,
విద్యానగర్
హైదరాబాద్ - 500 044

**కవన శర్మ**
H.No. 53, 6th Main,
తాతానగర్,  కొడిగె హళ్ళి,
సహకార్ నగర్ (పోస్ట్)
బెంగుళూరు - 560 092

# హా....!

"....పల్లానికి వొచ్చి, బెదిరిపోయే ఆది వాసీలా వుండదూ – యీ ప్రళయావతీ నది....?"

యేవో ప్లాన్‌లూ, కొలతలూ, పరీవాహక ప్రాంత పర్యవేక్షణా చేసిన ఇంజనీర్ చంద్ర శేఖర్ అడిగేడు.

పడమటి కొండలలోంచి, రాళ్లూ రప్పల మీదుగా, శబ్దం చేస్తూ, వడిగా ప్రవహి స్తూంది ప్రళయావతీ నది. దీనికి ఎడమ వేపున, కొంతదూరంలో ప్రవహించే నాగా వలి నది యింతవడిగా ప్రవహించదు. శబ్దమూ చెయ్యదు. రెండు నదులూ... కిందకు ప్రవహించి ఒక దగ్గర కలుస్తాయి. ఆ సంగమం వద్ద – వొక సోమేశ్వర ఆల యం. శివరాత్రి జాగారాలు – పల్లెవాసుల తీర్థయాత్రలు.....!

మిత్రునికి, అప్పుడేమి బదులిచ్చాడోగానీ, ఆనాటి సంభాషణలో వొకే వొకపదం – బెదరిన ఆదివాసీ – గుర్తుండిపోయింది. ఇన్నేళ్ల తర్వాత, మళ్లీ ఎందుకా పదం..... యిపుడు ..... మెదుల్తోంది?

బెదరిన ఆదివాసీలా....తను? ఔనా....?

శంభునాయుడి మనసంతా క్రోధంతో...! ఎంత మరల్చుకుందామన్నా – ప్రభుత్వ అతిథిగృహం – మంత్రీ...వలసొచ్చిన దొర బాబులూ వారితో తొలిపరిచయమూ..... గుర్తొస్తోంది....

సాయుధభటుల కాపలాలో అతిథి గృహం! రాత్రి ఏడున్నర గంటల వేళ! విద్యుత్ లైట్లు వెలుగుతున్నా – అతిథిగృహం ఆవరణలో ఆశోకాచెట్లల్లోనా, ఆగిన జీపూ, కార్లల్లోనా, గేటునుండి గృహ ముఖద్వారం వరకూ ఇరువరసల్లో యెదిగీ యెదగక వొదిగిన క్రోటన్ మొక్కల్లోనా...చీకటి ఆ విద్యుత్ వెలుగులు తాత్కాలికం – యీ చీకటి శాశ్వతం..అన్నట్టుగా వుంది. శంభు నాయుడు.... ఆ చీకట్ల నుంచి దృష్టి మరల్చి, గదిలోకి నడిచేడు.

మంత్రిగారికి – కుడి, ఎడమల కుర్చీల్లో యెవరో కూర్చున్నారు. కుడి, ఎడమల్లో యేదో వొక స్థానం తనదని అనుకునే వాడు శంభునాయుడు. ఆ రెంటినీ – వాళ్లు ఆక్రమించుకున్నారు..! వాళ్లు – చాలా ఖరీదుగా కన్పించేరు. వాళ్లెక్కడి నుండో, యిక్కడి కొచ్చి – జెండా పాతాలనుకున్న వారిలా వున్నారు. సూటూ, బూట్లలో దొరల్లా వున్నారు.....

"...మంత్రిగారిని ఆహ్వానిస్తూ, మన పేర్లమీదా, మన కంపెనీల పేర్ల మీదా, మన పార్టనర్ షిప్పు గ్రూపు పేర్ల మీదా పత్రికలకు అడ్వర్టయిజ్‌మెంట్లు యిచ్చేను. షేర్ మహమ్మద్‌పురం తప్పెటగుళ్లు గొల్లలకీ, చోడవరం నాగినీడేన్స్ ట్రూపుకీ బయానాలిచ్చేను. స్టేజీ డెకరేషనుకి – టీవీ సీరియలు డైరక్టర్ పండాబాబు కప్ప జెప్పేను.." మంత్రిగారి ప్రోగ్రాంకి సంబం ధించి, తనకప్పగించిన బాధ్యతలు గురించి, వొకొక్కటే చెప్పేడు ఉమామహేశు.

ఉమామహేశు – కొన్నేళ్లు కిందట భూముల రిజిస్ట్రార్ ఆఫీసు దగ్గర స్టాంపు లూ, దస్తావేజులూ అమ్మేవాడు. కోమలీ నుండి, విశాఖనగరందాకా భూములకు రోజుకో లెక్కన ధరలు పెరగటంతో, భూములు కొనటం, అమ్మటం ఆరం భించేడు.

ఉమామహేశు చెప్పింది – వినలేదు శంభునాయుడు.... యెక్కడో వున్నాడు – వారం పదిరోజుల కిందట మిత్రులందరూ కలిసేరు. మంత్రిగారి సభా యేర్పాట్లను, తలా వొకటి బాధ్యత తీసుకున్నారు. అలా, యెవరి బాధ్యతల్లో వాళ్లుండగా – అర్జెం టుగా – రండని – శంభునాయుడు సెల్‌లకి కొట్టడంతో – వొకొక్క మిత్రుడూ చేరుతున్నారు.

"ప్రళయావతీ బార్ అండ్ రెస్టారెంట్" డాబామీది గది! ఆ గది శంభునాయుడిది. ఆ డాబాక్రింది ఆవరణ విశాలమైనది. దానిలో...చిన్న చిన్న పర్ణశాలలు. వాటిల్లో ఓ టేబిలూ, నాలుగైదు కుర్చీల్తో యజ్ఞ వేదికలు. అప్పుడు సమయం – రాత్రి కొమ్మవేళ! వెలుతురు పంచలేని విద్యుత్ బల్బులూ, పదాలు అర్థంగాని స్టీరియో సిన్మాపాటలూ, యెక్కడకు పరుగులు తీయాలో, తీరికలేని సర్వర్లూ, యేవేవో కేకలూ, కబుర్లూ,.....! ఇవేవీ....పైకి, ఆ గదిలోకి చేరవు అది ఏసీ గది.

అపుడే వొచ్చి కూర్చుంటూ –

".... ప్రజలు గడుసుదేరిపోయారు వయ్యా. మినిస్టరు పోగ్రాంకి రావాలంటే – వందనోటూ, బిర్యానీ పేకెట్టూ, క్వార్టరు బాటిలూ కావాలట ! ఏటివయ్యా – అన్నే యం? ఓట్లకీ ఖర్చే, మీటింగులకీ ఖర్చే ఎవుడి వశిమయ్యా......యిది భరించడం? రేషన్‌కార్డులో, ఇళ్లపట్టాలో, యేవో పథకాలో


అట్టాడ అప్పల్నాయుడు

వొస్తాయి గదర్రా అని అంటే – ఆటికెలాగూ మీరేటు మీరడుగుతారు గదా – అనంటు న్నారువోయ్. యేటివయ్యా యీ అన్నే యం....?" అని, ఆక్రోశించేడు, పట్టణ యువసేన లీడరు కర్రి అప్పలరెడ్డి.

కర్రి అప్పలరెడ్డి తాతగారు – 'కోమలీ' మున్సిపాల్టీగా యెదగని రోజుల్లో మోతుబరి రైతు. తాతగారి భూఁవీపుట్టనీ కరిగించలేదు గానీ, వెండీ, బంగారాలూ, ధన, ధాన్యాలూ కరిగించి – 'పొలిటికల్లీడర' యినాడు తండ్రి. కాంగ్రేసు జెండాకి పునాదిబలం కర్రివారి వంశానిదే, ఎర్రిబాబు(ఎర్రయ్యరెడ్డి, అప్పలరెడ్డి తండ్రి) దే ఆ కీర్తి ! ఆ తరువాత, ఆ పునాదికి బీటలొచ్చి, జెండా ఊగా, తూగా అవుతుంటే – భూఁవినీ కరిగించుతా – ఎర్రిబాబు కొడుకు అప్పన్న(అప్పలరెడ్డి) బాబు నిలబెట్టండు. కోమలిపంచాయితీ నించి మున్సిపాల్టీకి యెదిగిందీ నాటికి !

రేపు – పట్టణ ప్రెథమ పౌరుడవడేటండీ – అప్పన్నబాబు..?

అప్పలరెడ్డి ఆక్రోశానికి – ఉమామహేశ్ ఉలకలేదు. ఆమ్లేటు పిసరు నోట్లో వేసుకొని, పచ్చిమిరపముక్కతో సహా నమిలి, గ్లాసులో విస్కీని గుటకేసాడు. మరో మిత్రుడు, మాజీ జర్నలిస్టు మూర్తి, మౌనంగా సిగరెట్ వెలిగించేడు, రెండు రౌండ్లు పూర్తి జేస్సి!



పోతిన క్రిష్టసోంవి పాత్రుడు ముంతఖాళీ జేసే పనిలోబడి పలకలేదు. అతనికి ముంతతో తాగటం యిష్టం. చంటిపిల్లలు– గోకరం తోటి చేదు తాగినట్టుగా పెగ్గుల్తోటే టర్రా, సెసే.. రాగిముంతతో కాశీజలం తాగినట్టుగుంతాది–ముంతతో తాగితే, అనంటాడు. నువ్వు మూడో రౌండు కొచ్చేసరికి, అతగాను ముంతఖాళీ జేస్సి, మూతి తుడిస్సి–గోనెసంచీలోకి సీతాఫలాలు నింపినట్టు– ముందరున్న ప్లేట్లలోని చికెన్ఫ్రై, ఆమ్లెట్లూ, ఫిష్కర్రీ కడుపులోకి నింపేస్తాడు. ఆలూ చిప్సూ, డాల్పప్పూ, మిక్చరూ లాంటివి నీకు మిగిల్చి–తిను, తిను బాగుంతాయి – అనంటాడు.

పాత్రుడిది – ట్రాన్స్పోర్ట్ బిజినెస్. అతనికున్న లారీల బాడీల మీద ALT అన్న ఆంగ్ల అక్షరాలుంటాయి. అమ్మాజీ లారీ ట్రాన్స్పోర్ట్ అన్నమాట. అయితే– అమ్మాజీ– భార్యపేరా? ప్రియురాలి పేరా? అన్న శంక – అక్కడి జనంలో మిగిలిపోయింది. తేల్చడానికి – ఆ యిద్దరూ లేరు. ఆమధ్యనే – కాలి, బూడిదై, భూమిలో కలిసిపోయేరు.

అప్పలరెడ్డి అప్పుడు శంభునాయుడి వేపు చూసేడు. శంభునాయుడు గ్లాసు ముట్టుకోలేదింకా. ఏసి గాలి చల్లగా తగుల్తుంది. గది కిటికీ రెక్కల్లో వొకటి – యెందుకో కిట కిట లాడింది.

శంభునాయుడు ఆలోచనల్లోనే వున్నాడు.....

"..... అందరికీ యేమోగానీ, వొక విధంగా మీ మంచికే జరుగుతోంది. ఇక్కడ, యీ వెనకబడ్డ, యీ కొండమూల ప్రాంతంలో యీ భూవుల విలువెంత? వీటిలో యెంతపిండితే మాత్రం వొచ్చే రాబడెంత? ఈ పిండడానికి మీరు పడే కష్టమెంత? మీరు మూటగట్టుకునేదెంత?"

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*



# ఆసికౌరి

## రాచకొండ విశ్వనాథశాస్త్రి

ఈ కథ రాయాలని నాకు చాలా కాలం నుంచీ ఉంది. కానీ, రాద్దామని కూర్చొనేసరికి ఎలా మొదలు పెట్టడం, ఎలా రాయడం అని చాలాసేపు ఆలోచించవలసొచ్చింది. ఆలోచించగా నాకు తెలిసిన పెద్దమనిషొకాయన గుర్తుకొచ్చి ఆయన చెప్పిన సలహా జ్ఞప్తి కొచ్చింది. ఆయన ఏం చెప్పారంటే: కథలో ప్రధానరసం, కథ ఒక సన్నివేశంలో ప్రధానరసం-దాని ప్రకారం అన్నీ సరిదిద్దుకోవాలంటే అన్నారు. వాతావరణమంతా మన కథకనుగుణ్యంగా చిత్రించుకోవాలంటే అన్నారు. అంటే కథలోని నా మనసులో ఊహను కేగినప్పుడు, ఉరుములు మెరుపులు పెనుగాలి బీభత్సం వాటినన్నింటినీ పీలికలు పట్టుకు లాక్కొచ్చి వాటిని నా చుట్టూ తిప్పుకోవాలన్నమాట. సాఫీగా సాగిపోయే నా ప్రేమలత ఉన్నట్టుండి తెగిపోయినప్పుడు, ఎక్కణ్ణుంచో అక్కణ్ణుంచి పిడుగొకటి ఎత్తుకొనైనా వచ్చి దాని తీగెలు తెంపుకొని దానిమీద నా తలని దీనంగా వాల్చుకోవాలన్నమాట. నా ఆశలన్నీ వాడిపోయి రాలిపోయినప్పుడు మోడైపోయిన చెట్టొకదాన్ని వెతికి వెళ్ళి చూసుకొని అక్కడ మోడుమీద తలపెట్టుకొని కూర్చోవాలన్నమాట. నా కష్టంతీరినప్పుడు ఆకాశం నిండా పులిమినట్టుగా ఉండాలన్నమాట. నాకు సరదా పుట్టినప్పుడు అది వజ్రాలు పొదిగినట్టుగా ఉండాలన్నమాట. నాకు తెలిసిన ఆ పెద్దమనిషి చెప్పిన సూత్రం ప్రకారం ఈ కథ మొదలు పెట్టేసరికి-

రాత్రి పదకొండుగంటల సమయంలో ఊరవతల సూకరాజా పొలకేతం ఉన్న ఇసక మైదానం, వెన్నెల వెలుగులో, పరచిన బంగారు తివాచీలా ఉంది. మైదానం మధ్య దండకట్టా నిల్చున్న తాటిచెట్ల కమ్మలు, చల్లగాలి పెట్టే కితకితలకి, కిలకిల్లాడుతున్నాయి. వాటిపక్కనే ఇసక తిన్నెమీద కూర్చున్న సూకరాజా పొతికిళ్ళ పరుచుకుని, సొగసులతో, నూనిమృదుత్వంతో, పొగిడైన మీసంతో పువ్వులాకుల్లా ధగధగలాడుతున్నాడు. ఆకాశంలో చంద్రుడు ఎలా మెరుస్తున్నాడంటే, తిన్నె మీద సూకరాజాలా ధగ ధగ మెరిసిపోతున్నాడు.

ఈ కథకి సూకరాజా హీరో.

ఆ తిన్నెమీది చంద్రుడు ఏదో చుక్క రాకకోసం ఎదురుచూస్తుండగా, అంతలో అల్లంత దూరంలో ఓ చుక్క మిలమిల్లాడింది. "తాటి సెట్లావలాతిక్కు"కొని ముందుకి నడిచింది. చుక్కని చూడగానే 'పదిగిల్లి ఎదురెళ్ళి' ఎత్తుకు తీసుకొచ్చి వళ్ళో వేసుకున్నాడు సూకరాజా.

వళ్ళో ఉన్న పిల్ల పేరు నాగరత్నం.

ఆమె ఈ కథకి హీరోయినా?

మీరే చెప్పాలి.

ఆమె, పదహేనేళ్ళ కుర్రవాడి కంటికి అద్దంమీద కనిపించిన అహల్యాదేవిబొమ్మలా ఉంది. ఆమె పద్దెనిమిదేళ్ళ బంగారం. ఆమె సూకరాజాకి దొరికిన పెన్నిధి.

'అంత తాటిచెట్ల దగ్గర కూర్చున్న వాళ్ళిద్దర్నీ చూడ్డానికి చల్లగాలి చప్పుడు చెయ్యకుండా వచ్చింది. వాళ్ళని చూడు చూడని పైనున్న చంద్రుడు పక్కనున్న చుక్కకి సైగచేసేడు. చూసి సిగ్గుపడ్డ చుక్కమ్మ తెలి మబ్బు చెంగుని పాటుపెట్టుకొని దొంగచూపు చూసింది!

చంద్రుడూ, చుక్కలూ, చల్లగాలీ వాళ్ళిద్దర్నీ చాలాసేపు చూసేక సూకరాజా నాగరత్నంతో, "మనిద్దరం పెళ్ళాడ్డాం! ఏం?" అన్నాడు.

'పెదపుల్లి పికిసించుకొన్న తరవాత, నాగరత్నం" మా అమ్మకన్నా ఇష్టమే." అంది.

"నీకెలా తెల్సు?" అనడిగేడు సూకరాజా, సంతోషం పట్టలేకుండా.

"నిన్ను పెళ్ళిచేసుకోమని రోజూ చెప్తుంది" అంది నాగరత్నం. మరింత సూకరాజాకి సంతోషం

ఆంధ్ర – వారపత్రిక :: 26.8.1959 ::: 'రచన' ప్రారంభ సంచిక, నవంబర్, 1991




జరిగేది. ఆ విషయంలో అప్పాయమ్మ అన్నిటికంటె ఆమెది కూడా ముద్దులాటేనంటు నిజం. అప్పాయమ్మంటే నాగరత్నం తల్లి.

నాగరత్నం ఆమె తల్లి వచ్చుం వచ్చి పది అదివారాలవుతుంది. సూకరాజా అయుదారు సంవత్సరాల కిందటే వచ్చిపోర్టుల్లో కలాశీగా కుదురుకున్నారు. ఐకమంటేవి ఊరిదివర. అడుగడుం తాటి నమ్మలంటావ ఇంట్లో ఓ గదిలో అద్దెకి ఉంటున్నారు.

ఓ రోజు సాయంకాలం పోర్టుల్లో కూలిచేసుకొని నెమ్మదిగా ఇంటికొస్తూ ఇంటివైపు చూసేసరికి సూకరాజా కంటికి కొసా గది గుమ్మం ముందు ఉదయకిరణంలా ఓ పిల్ల కనిపించింది. దేవత వెలిసిందా అనుకున్నాడు సూకరాజా. కాళ్ళు చేతులూ ముఖం తొందరగా కడుక్కొని లోగట్టా చెయ్యడానికి బయల్దేరి వెళ్ళాడు.

సూర్యుడు అస్తమించేసాడు. వెన్నెల మసగమసగ్గా వెలుగుతోంది. ఇంటిముందు సుంకమందం మీద సూకరాజా కూర్చున్నాడు. ఎదురుగా ఓ విరిగిన ఇటికమీద కూర్చొని తన వృత్తాంతమంతా అతనితో చెప్పనారంభించింది అప్పాయమ్మ.

వినేది అదేం కొత్త వృత్తాంతం కాదు. సాధారణంగా జరిగేదే. వాళ్ళవనలు కాళ్ళవలసు. అప్పాయమ్మకి 'కన్నెరికం అబ్బేరికం' కూడా ఆ పూటే. ఒకటి నాగువల్లి ఊరూ అదే. నెత్తిమీద 'కొంగేసుకొని ఒచ్చినది' ఊరూ అదే. అప్పుడే అమె కాపురం కూలిపోయింది. అప్పుడే అమె సంసారం చల్లారిపోయింది. అమె కడుపున పుట్టిన మగపిల్లలంతా అప్పుడే 'మంటగలిపి పోదాం' అనుకున్నపోట్లు మతాంతరమనే అవిరమ్మ అప్పుడే పొట్టనెట్టుకుంది. అప్పుడున్న 'రోసిమసుమసెన్నా?' కొడుకు అప్పుడికి

## ది గ్రేట్ టర్నింగ్ పాయింట్!

ఆ రోజుల్లో శాస్త్రిగారి రచనల్ని అప్పుడప్పుడే మంచి రచయితల్లో గల అదృష్టవంతుల్లో నేనూ ఒకణ్ణి. కథల్ని కథలుగా రాయడమెలాగో తెలుసుకోడానికి వాటిని అత్యంత శ్రద్ధాసక్తులతో చదివేవాణ్ణి.

ఆ నా చదువుతూ 'అధికారి' చిత్తు ప్రతిని చదవగానే ఆయన అంత వరకూ రాస్తూ వచ్చిన కథలు వేరూ ఈ కథ వేరూ అనిపించింది.

తెల్లారేవాళ్ళ-ఓ అర్ధరాత్రి వాతావరణంలో జరిగిన ఒకానొక ఘాతుకంలాంటి చిత్రణలా హైదరాబాదే దానామంది చూస్తారు.

కానీ వస్తు రీత్యా - బాధలతో పాటు, బాధలకి అసలు కారణాలని, కారకుల్ని ఎత్తి చూపడం ఆ కథతోనే ఆరంభించారని నాకిప్పటికీ గుర్తు.

ఆ విధంగా శాస్త్రిగారి రచనల పరిణామ క్రమంలో 'అధికారి' ఓ మైలురాయి. ఈ అభిప్రాయం అనాడు కలిగిందే కాదు - ఇలా నాటికీ మిగిలింది.

(signature)
11-7-91
(కాళీపట్నం రామారావు)


# రాచకొండ విశ్వనాథశాస్త్రి



రాచకొండ విశ్వనాథశాస్త్రిగారి 60వ జన్మదినం సందర్భంగా వెలువడ్డ

"జులై 30" సంచిక నుండి....





'రచన' – జనవరి 1994 నుంచి....

THE

**Bharathi**

FOUNDED 1923.

Madras.

Telegrams: ANDHRAPATRIKA
TELEPHONE NO. 2344

7, THAMBU CHETTY STREET
P. O. BOX, 212

Editorial Dept.

2-10-52.

Sri Rachakonda Viswanadha Sastry Garu,
B. A., (Hons) B. L. Advocate.
7/615, Sri B. N. Sarma Gardens,
Maharanipet,
Visakhapatnam.

Sir,

We are in receipt of your Novel '[illegible]' and have gone through it. The Novel is interesting and we hope we may be able to publish it in BHARATHI as soon as our present serial '[illegible]' is finished.

We request to know if it would be possible for you to change the exclamatory title into a sober affirmative ( like '[illegible]' or '[illegible]' or '[illegible]' or any other normal title suggesting the 'Little man' you have successfully depicted).

Having known a few of your previous stories published under different pen names, we make bold to advise you to use your own name for the story as it is in the interest of an author to persue a single name, the best being his own.

We hope not to be misunderstood on the above points and await your early reply stating your definite terms of remuneration for our publishing the novel in our BHARATHI when it becomes convenient for us to serialise it.

Thanking you,

Yours sincerely,
K. Satyanarayanarao
For EDITOR.

'అల్పజీవి' నవల ప్రచురణకు ముందు ....

DELY. DEC 52 P.M.

Dear Sir,

As we intimated you previously we would like to publish your "Novelette" from Jan [illegible]. The remuneration for the serialisation may come to about Rs 60/-. Hope you would agree with the amount. We request you to give your own selection of the title for it in view of our last letter and in spite of your reasons, request you once again to publish it in your own name. Awaiting an early reply.

Yours sincerely
V. V. [illegible] Rao
for Ed. Bharathi.

# రాచకొండ విశ్వనాథ శాస్త్రి డైరీ (1935-41)

Thurs: 1935 - Sept 5

శ్రీనివాసన్‌కి క్రికెట్‌లో దెబ్బ తగిలింది అని వాడు N.S.R. తో చెప్తూ ఉంటే విన్నాను. ఇంటర్‌మీడియట్ వారి డిబేటులో సినిమా నాటక ప్రదర్శనము మానవులలో నీతి వృద్ధి చేయును అని దివాకర్ల వెంకటావధాని వాదించేడు. V.S. దానిని ఖండించేడు. నేను వస్తుని yes అని అరుస్తే అందరూ నవ్వేరు. ఆఖరికి V.S. ఏ ఓడిపోయేడు. 'నీకే జయమున్న' నవల మొదల చదవడానికి మొదలు పెట్టేను. 'గలివర్స్ (ట్రేవిల్స్)' తెచ్చామనుకొంటే లైబ్రేరియన్ రాలేదు. అంచేత మానీసేను.

Fri: 1935 - Sept 6

B.H.S. కి నాకూ దెబ్బలాటొచ్చింది. 'నీకే జయం' పూర్తి చేసీసేను. కాలేజీ పువాదులకి ఇసకెంత లోతుందో తీసిన గోతులు కప్పేసేరు. కాలేజీ నుంచి 'గలివర్స్ (ట్రేవిల్స్)' తెచ్చి చదవడం మొదలుపెట్టేను. సాయంత్రం సింహం, పాపా వర్షంలో తడిసి ఇంటి కొచ్చేరు. పొద్దున్న అప్పయ్య కొడుక్కి పెద్ద మావ పాఠం చెప్పి వాడు మొద్దని తేల్చేరు. మనింట్లో కొత్తగా ఎవరో దొర దిగేరు.

Sat: 1935 - Sept 7

రామం వాళ్ళు ఊరు వెళ్ళిపోయేరు. అప్పయ్య కొడుక్కి సింహం ఇంగ్లీషు [illegible] చ్చేరు. నాన్నగారికి తలనొప్పి వచ్చింది. అమ్మా వాళ్ళూ కామరాజింట్లో బాలసారకి (బారసాల) వెళ్ళేరు. దీపాలు ఏడు గంటల దాకా వెలగ లేదు. 'గలివర్స్ (ట్రేవిల్స్)' పూర్తి చేసేను. నవల రాయడం మొదలు పెట్టాలనుకున్నాను. కాని రేపు మొదలు పెట్తాను.

Sun: 1935 - Sept 8

పొద్దున్న మామ్మకి కన్ను ఆపరేషన్ చేసేరు. కంట్లోంచి ఎల్లాగా ఇందుగు పిక్కలాంటిది కంట్లోంచి తీసేరు. పెద్ద మావ పొద్దుటే విజ్జీపటం వెళ్ళేరు. మేం దొడ్డమ్మగారింట్లోనే భోజనం చేసేం. మధ్యాహ్నం నవల రాయడం మొదలు పెట్టేను. సాయంత్రం నాన్నగారు ఊరి కెళ్ళేరు. అమ్మ దొడ్డమ్మగారింట్లో పడుక్కొంది. రాత్రి డబ్బుల సంఘం స్థాపించే (నేను, సింహం, పాప) రూపాయికి ఒక కాగితం రాసి సింహం, పాపా, నేనూ సంతకాలు పెట్టేం. రాత్రి తేలుని చంపేను.

Mon: 1935 - Sept 9

ఇవాళ కాలేజికి పబ్లిక్ ఇన్‌స్ట్రక్టర్ వస్తుంటే 2 1/2 గం.లకి వొదిలి మధ్యాహ్నం సెలవిచ్చేరు. సింహం మా సంఘం లోంచి విడిపోయేడు. జరిమానా అలా ఇంకా ఇవ్వలేదు. దోమల్లావుగా ఉన్నాయి. ఇవాళ నవల రాయలేదు. నాన్నగారు రాత్రొస్తారని (ఊరి నుంచి) అమ్మ చెప్పింది. కాని రాత్రి రాలేదు.

Tue: 1935 - Sept 10

నాన్నగారు మధ్యాహ్నం ఊరి నుంచి వచ్చేరు. జామ పళ్ళు తెచ్చేరు. P.V. శేషగిరిరావుని గట్టిగా కొట్టేరు. సాయంత్రం వెంకటేశ్వర్లు మావయ్యని బంతడిగితే ఉంచుకుని ఇయ్యలేదు. పేడి పని పట్టించాలి. అబ్బి(చ్చి)బాబు సాయంత్రం తుంపాల్లింపొచ్చేరు. సింహం అలా ఇచ్చేసేడు.

Wed: 1935 - Sept 11

పెద్ద మావ విజయనగరం నించి రాత్రి పది గంటల కొచ్చేరు. సాయంత్రం హిస్టరీ మంచిదా, లెఖ్ఖలు మంచివా అని V.S. Presidentship కింద జరగగా, హిస్టరీనే గెలిచింది. సింహం లెఖ్ఖల గురించి చెప్పేడు. పెద్ద బాష్ట్రీ చిన్న చెల్లెలు చచ్చిపోయిందని పెద్ద మావ చెప్పేరు. విజయనగరంలో పెద్ద వర్షం కురిసిందిట.

Thu: 1935 - Sept 12

కాలేజిలో ఎవరో ఇద్దరు దెబ్బలాడుకున్నారుట. A.K.R. వస్తే ఒకడు చెప్పు పుచ్చుకొని కొట్టబోయేడుట. ఇంతట్లో Head Master వచ్చేరుట. వాళ్ళిద్దర్నీ Suspend చేసేరు. కాలేజీ నుంచి ఒక ఇంగ్లీషు పుస్తకం తెచ్చేను. అది చదవలేదు. రేపిచ్చేస్తాను. తిరిగి Sanskritమేష్టరికి గ్రామరంతా అప్పచెప్పేను. ఇటలీకి అబిసీనియాకి యుద్ధం తప్పదు.

Fri: 1935 - Sept 13

---

## రావిశాస్త్రి జోకులు

R. Visvanatha Sastri
11.4.1954
Advocate, Visakhapatnam

[illegible] T.S.R [illegible]:- "The learned Advocate for the deft. is not supported by consideration" ———

★ ★ ★

[illegible] = In the kingdom of the blind, the one-eyed man is king.

ముసురు పట్టుకుంది. లైబ్రరీ పుస్తకం ఇవ్వలేదు. చదవడం మొదలు పెట్టాను రాత్రి. ఇవాళ కూడా B.H.S. leave అయింది. (పుస్తకం పేరు Tales of Romance ). పాప కూడా సంఘంలోంచి వెళిపోయేడు.

Sat: 1935 - Sept 14

బాల్జీ ఒస్తాడనుకున్నాం కాని రాలేదు. భూషణం వెళ్ళవలసినంత లేదన్నాట్ట. అంచేత రాలేదు. సింహం మహా అల్లరి చేస్తే అమ్మ కొట్టింది. నాన్నగారు అర దస్తా తెల్లకాగితాలిచ్చేరు.

Sun: 1935 - Sept 15

పొద్దున్న గరిమెళ్ళ వాడింటికి వెళ్ళేను. ఒక పెన్సిలు అర దస్తా కాగితాలు నా డబ్బులు పెట్టి కొనుక్కున్నాను. రెండు బొమ్మలు కాగితాలక్కెక్కించేసేను. యూరప్ మేపు వేసేను. సాయంత్రం నుంచి కంపస్ బాక్సు కనిపించడం లేదు.

Mon: 1935 - Sept 16

పొద్దున్న శెనగలు కొనుక్కున్నాను. ఇవాళ

### రవిశాస్త్రి జోకులు



Roy సిగరెట్టు కాలుస్తూ వస్తూంటే వీర్రాజు పిల్చి ఇలా అన్నాడు:

*"You are shortly going to be married.* సిగరెట్టు కాల్చడం వేగిరం మానేయ్. లేకపోతే పెళ్ళాం వీపురు కట్ట పుచ్చుకోగలదు." అప్పుడు Roy ఇలా అన్నాడు: *"I am sorry to hear your normal experience. But I assure you no such thing would happen in my case."*

B.H.S. లీవు లేదు. ఇవాళ మనింటిలో ఎలక్ట్రిక్ లైట్లు వెలిగేయి. నాన్నగారు, మార్తాండ శాస్త్రి పాపగారు, అమ్మ, బుల్లి పాప అందరూ ఇళ్ళు చూడ్డానికి వెళ్ళేరు. ఇళ్ళు చాలా బాగా ఉంచేరుట. మార్తాండ శాస్త్రి గూడా తనిల్లిలా ఉంచాలని చూస్తున్నాడు.

(ఇంకా చాలా రోజులు ఉన్నాయ్) ●

దాదాపు పదేళ్ళ క్రితం ఓ రోజు కాశీపట్నం రామారావు గారు కలిసి ఓ విషయం ఆనందంగానూ, ఆదుర్దాగాను చెప్పారు. "శాస్త్రిగారింట్లో ఓ పాత టేబిల్ సొరుగులో ఆయన రచనలకు సంబంధించిన పేపర్లు చిందర వందరగా పడి వున్నాయి. వాటిని జాగ్రత్త చేసే బాధ్యత మనమే వెయ్యాలి. మీరు ఆ పని చెయ్యండి" అని చెప్పారు. అప్పుడు వెంటనే వెళ్ళి వాటిని జాగ్రత్త చేశాను.

ఆ 'రచనా సంపదలో' ఓ డైరీ, జోకులు, జ్ఞాపకాలు, శాస్త్రిగారి తొలి నవల 'ఆడదాని సాహసం', ఇంకా అచ్చయిన కథల రాత ప్రతులు కొన్ని వున్నాయి.

ఇక అప్పటి నుంచి రామారావు మాస్టరు గారు ఒక పక్కా, నేను మరో పక్కా శాస్త్రిగార్ని 'అవి అచ్చువేద్దామండీ' అని పీడించాం. శాస్త్రిగారు మొదట్లో 'అవి ఏం బాగుంటాయి నవ్వుతారే' అనేవారు. చివరికి " 'రచనలో వెయ్యండోయ్!" అని అన్నారు.

ఈ డైరీ ఆనాటి చరిత్రను తెలుపుతుంది. ఇది వ్యక్తిగత, సాహిత్య, సామాజిక, చారిత్రక విషయాల సమాహారం. మనకు రావి శాస్త్రిగారు "నిధి" అయితే ఈ డైరీ, ఈ రచనలు మనకు "పెన్నిధులు!"

--అత్తలూరి నరసింహారావు

రాచకొండ విశ్వనాథ శాస్త్రిగారి మొట్ట మొదటి నవల

## "ఆడదాని సాహసం"

త్వరలో ....

## ? ప్ర-జ !

(రాచకొండ విశ్వనాథశాస్త్రి)

ఆకొండి ప్రభాకరరావు (తాటిపర్తి)

ప్ర: ఎన్టీ ఆర్ - లక్ష్మీ పార్వతిని ద్వితీయ వివాహం చేసుకోవడం పై మీ అభిప్రాయం?

జ:


ఎ. శివరాం, ప్రథ (కొండ్రుప్రోలు)

ప్ర: ఎలక్షన్ కమీషనర్‌గా శేషన్‌తో పాటు మరొక ఇద్దర్ని కమీషనర్స్‌గా ఏర్పరచడంపై మీ అభిప్రాయం తెలియజేయాల్సింది?

జ:

(ఈ ప్రశ్నలు మాకు 10-11-'93 అందటం యాదృచ్ఛికం!

- సంపాదకుడు)



అబ్బా! అలిసిపోయేనుస్మీ!!!

# ఆడదాని సాహసం

జాస్మిన్




రాచకొండ విశ్వనాథ శాస్త్రి మొట్టమొదటి నవల

ప్రస్తుతం మనుష్యుల్లో రెండు రకాల వాళ్ళున్నారు. ఒక రకం వాళ్ళు ఎన్ని పనులున్నా సరే, ఏమైనా సరే, లోకాలు తల్లడిల్లి పోయినా, సామ్రాజ్యాలు విచ్ఛిన్నమై పోతున్నా, కొంపలు మునిగి పోతున్నా, పొద్దున్నే లేవలేరు. రెండోరకం వాళ్ళు, కాఫీ తాగడం, ఫలహారం తీసుకోడం తప్ప ఇంకే విధమైన కార్యకలాపాలూ లేకపోయినా ఉదయ భానుడి కన్నా ముందుగా లేచిపోతారు.

ఉమాకాంతం చిన్నప్పటి నుంచీ మొదటి రకానికి చెందినవాడు. రెండో రకంగా మారుదామనుకున్నాడు కాని మారలేక పోయాడు. అలా మారడానికి ప్రయత్న లోపం మాత్రం ఎప్పుడూ చెయ్యలేదు. చిన్నతనంలో ఇంట్లో ఉన్న పెద్దవాళ్ళు వాళ్ళ శక్తినంతా ఉమాకాంతాన్ని పొద్దుటే లేవగొట్టడానికి వినియోగించేవారట. కుంభకర్ణుణ్ణి శ్రీరాముల వారి మీదికి ఉసి గొలపడానికి ముందుగా అతణ్ణి నిద్ర లేపవలసి వచ్చింది. ఆ లేపడానికి లంకలో ఉన్న రాక్షసులంతా ఘోరమైన ప్రయత్నాలు చేసి ఎంతో కష్టపడ్డ తరువాత కాని సఫలీకృతులు కాలేక పోయారట. ఆ నిద్ర గురించి రాక్షస లోకాన్ని శ్రమ పెట్టిన కుంభకర్ణు డీరోజుల్లో ఉమాకాంతాన్ని చూసి "ఏమిటీ నిద్ర!" అని ఆశ్చర్యపడిపోయి ముక్కు మీద వేలు వేసుకుని ఉండును. ఉమాకాంతం నిద్రని "కుంభకర్ణ నిద్ర" అంటారంతా. కాని అలా అనడం కుంభకర్ణు డుకి అపచారం చేసినట్లే. అతనా మాట వింటే అన్నవాళ్ళందరికీ శాశ్వతంగా నిద్ర ఎప్పుడూ పోనట్లు విధించడానికి ప్రయత్నం చేయును. అతనా మాట వినే అవకాశం లేదు కాబట్టి సరి పోయింది.

ఇంతకీ చెప్పొచ్చేదేమిటంటే చిన్నప్పుడు ఉమాకాంతానికి వేగిరం లేచే అలవాటు చేర్పడానికి (మప్పడానికి) ఇంట్లో చాలా తంటాలు పడ్డారు. ప్రెషర్లా గట్టిగా కొట్టే ఎలారం క్లాక్ కొనిచ్చేరు అతని నాన్న[illegible] దాని మోతతో ఇంట్లో అందరికీ తెలివి వచ్చేది



చిన్నప్పటి పేరు



రాచకొండ
వెంకట
ప్రసాద
విశ్వనాథ శాస్త్రి

[illegible]

Fair copying finished by 23.9.'50.

Sent to "Kinnera" on 14.12.51 by Regd. Book Post. Wrote to the Editor separately on the same day.

ఈనాటి స్త్రీవాదానికి 50 ఏళ్ళ క్రితమే అక్షరం పట్టిన నవల

ఈ

"ఆడదాని సాహసం"

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai, Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : 1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Graphics, 1-8-540/2l, Chikkadpally, Hyderabad - 500 020.








'రచన'
ఆవిష్కరణోత్సవ
సందర్భంలో...
(1991)





# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | ... | రు. 72-00 | రు. 60-00 |
| 2. | కథామహల్ - (1999) | 37 మంది రచయితలు | ... | రు. 116-00 | రు. 95-00 |
| 3. | నేనూ-చీకటి (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 4. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 5. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 6. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | ... | రు. 75-00 | రు. 60-00 |
| 7. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | ... | రు. 116-00 | రు. 95-00 |
| 8. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 9. | డా॥ చిత్తర్వు మధు కథలు | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 10. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 11. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 12. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | ... | రు. 150-00 | రు. 130-00 |
| 13. | గణిత విశారద *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 14. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 15. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 16. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 17. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 60-00 | రు. 50-00 |
| 18. | బంగారు రోజులు *(నవల)* | కవనశర్మ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 19. | నివేదన *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్ | ... | రు. 30-00 | రు. 25-00 |
| 20. | ఇరాక్ డైరీ | కవనశర్మ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 21. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | ... | రు. 100-00 | రు. 80-00 |
| 22. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 23. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 24. | వెన్నెల కురిసిన రాత్రి | అక్కినపల్లి సుబ్బారావు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 25. | కథ కంచికి.... | ఎం.ఎస్. ప్రకాశరావు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 26. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 27. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 28. | అర్ధానుస్వారం | ఎన్. తారక రామారావు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 29. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 30. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 31. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 32. | రమణీయం | అనామకుడు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 33. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 34. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 35. | బంధం | అర్నాద్ కథలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 36. | ఔనా...! | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 80-00 | రు. 70-00 |
| **37.** | **చంద్ర కార్టూన్లు** | **చంద్ర** | **...** | **రు. 120-00** | **రు. 100-00** |
| **38.** | **విలువల వెల ఎంత?** | **ఎలక్ట్రాన్** | **...** | **రు. 150-00** | **రు. 130-00** |
| **39.** | **ఐసిసియు (నవల)** | **డా॥ చిత్తర్వు మధు** | **...** | **రు. 100-00** | **రు. 80-00** |
| **40.** | **శిలమా అది ఏమి?** | **అనామకుడు** | **...** | **రు. 100-00** | **రు. 80-00** |
| **41.** | **ఘోష** | **కాశీభట్ల వేణుగోపాల్** | **...** | **రు. 50-00** | **రు. 40-00** |
| **42.** | **శంఖారావం** | **తురగా జయశ్యామల** | **...** | **రు. 80-00** | **రు. 70-00** |
| **43.** | **వీరవిక్రమార్కుము (అను)బొమ్మలు చెప్పిన కథలు** | **పాలెపు బుచ్చిరాజు** | **...** | **రు. 80-00** | **రు. 70-00** |
| **44.** | **తెలుగు నాటక సాహిత్య -హాస్యరస పోషణ** | **ఎన్. తారక రామారావు** | **...** | **రు. 150-00** | **రు. 130-00** |
| **45.** | **నాకూ విశ్రాంతి కావాలి!** | **వి. రామలక్ష్మి** | **...** | **రు. 100-00** | **రు. 80-00** |
| **46.** | **మీరు దొంగ కాదా మాస్టారూ!** | **కనుమూరి (కోడూరి) పద్మిని** | **...** | **రు. 50-00** | **రు. 40-00** |
| **47.** | **ముళ్ళ కుర్చీలు** | **ఎలక్ట్రాన్** | **...** | **రు. 50-00** | **రు. 40-00** |
| **48.** | **బై...బై... పోలోనియా! (నవల)** | **డా॥ చిత్తర్వు మధు** | **...** | **రు. 130-00** | **రు. 110-00** |
| **49.** | **కథావాహిని - 2007** | **26 మంది రచయితలు** | **...** | **రు. 130-00** | **రు. 110-00** |
| **50.** | **సైన్సు నడచిన బాట (విజ్ఞాన వ్యాసావళి)** | **కవన శర్మ** | **...** | **రు. 50-00** | **రు. 40-00** |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిస్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. V.P.P. పద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్‌ట్రస్ట్

1-9-286/3 విద్యానగర్, హైదరాబాద్-500044